Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 17 ] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

### L. A. Bill No. 17 of 2021

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

Short title and commencement.

1.(1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Act, 2021.

(2) It shall be deemed to have come into force with effect on and from the 1st September, 2021.

Amendment of Section 65.

Act No. 30 of 1987.

2. In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (herein after referred to as the Principal Act) in section 65, in sub-section (2), for the words " fifty lakhs in lump sum " the words " five crores with an enhancement of ten per centum for every five years over the then existing amount" shall be substituted.

Amendment of section 70.

3. In section 70 of the Principal Act, after sub-section (3), the following sub-section shall be added, namely,-

"(4) The Tirumla Tirupati Devasthanams shall contribute an amount of rupees Forty crores annually with an enhancement of ten per centum for every five years over the then existing amount".

Amendment of section 116.

4. In section 116 of the Principal Act, in sub-section (6), for clause (b), the following shall be substituted, namely,-

"(b) The annual budget shall also make provision for the payment of rupees Five crores towards Endowments Administration Fund, rupees Forty crores towards Common Good Fund and rupees Five crores towards Archakas and other employees Welfare Fund, with an enhancement in all at ten per centum for every five years over the then existing amounts."

Amendment of section 161.

5. In section 161 of the Principal Act, under sub-section (1), for the existing proviso, the following shall be substituted, namely, -

"Provided that Tirumala Tirupathi Devasthanams shall contribute rupees five crores annually to the Fund, with an enhancement at ten per centum for every five years over the then existing amount.".

Repeal and Savings.

Ordinance No. 14 of 2021.

6. (1) The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to sub-section (2) of section 65 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987) in respect of services rendered by the Government and their employees, the Tirumala Tirupati Devasthanams, shall be liable to pay the Government annually from the income derived by it, a contribution of Seven percentum of such annual income or Rupees 50 lakhs in lump sum whichever is higher to the Endowments Administrative Fund.

According to sub-section (3) of section 70 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987), the Commissioner shall issue a notice demanding the payment of contribution payable toward Common Good Fund basing on the provisions made in the budget estimate of each institution or endowment in the manner prescribed.

According to clause (b) of sub-section (6) of section 116 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987), the budget of Tirumala Tirupati Devasthanams shall also make provision for the payment of an amount of five per centum of the annual income as referred to under section 65 or Rupees one crore twenty five lakhs whichever is higher to the Common Good Fund created under section 70.

According to proviso to sub-section (1) of Section 161 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987), the Tirumala Tirupati Devasthanams shall contribute such sum to the Archaka and Other Employees Welfare Fund as the Government may specify from time to time. The Govt. specifies the Tirumala Tirupati Devasthanams to pay Rupees fifty lakhs per annum from 2008-2009 onwards to Archaka and Other Employees Welfare Fund.

According to section 111 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (Act No.30/1987) the Tirumala Tirupati Devasthanams shall have its own funds, the corpus of which shall include all the amounts received by it by way of donations, gifts, kanukas including offering deposited in Hundis and any income from any other source and all payments by Tirumala Tirupati Devasthanams shall be made from the said funds.

The Tirumala Tirupati Devasthanams are keeping all its funds like hundi, arjita seva tickets in the corpus for the purpose of getting benefits under Income Tax and various other Acts. As such, it is not in a position to pay the minimum statutory

amounts @ respective percentum mentioned in the provisions of the Act and the Tirumala Tirupati Devasthanams are paying lumpsum amount of Rs.2.25 crores per annum in three heads of EAF,CGF and AWF, whereas Joint Commissioner cadre temples in the State are paying above contributions at higher amounts than TTD. For example an amount of rupees thirty crores per annum paid by Srisaila Devasthanam. Hence, it is necessary to make amendments to sections 65, 70, 116 and 161 of the Act 30/1987 to meet the objects of statutory payments from Tirumala Tirupati Devasthanams.

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Ordinance, 2021 (Andhra Pradesh Ordinance No. 14 of 2021) was promulgated by His Excellency the Governor on the 27th August, 2021 which has been published in the Andhra Pradesh Gazette on 1st September, 2021.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

0000

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 17వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2021, సెప్టెంబరు 1వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (ఇందు ఇటుమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) యొక్క 65వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో గల "ఏక మొత్తముగా యాభై లక్షలు" అను పదములకు బదులుగా "అప్పుడున్న మొత్తముపై ప్రతి ఐదు సంవత్సరములకు పదిశాతము పెంపుతో ఐదుకోట్లు" అను పదములను ఉంచవలెను. — 65వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 30వ చట్టము.

3. ప్రధాన చట్టము యొక్క 70వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (3) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా:- — 70వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(4) అప్పుడున్న మొత్తముపై ప్రతి ఐదు సంవత్సరములకు పది శాతము పెంపుతో వార్షికముగా నలుబది కోట్ల రూపాయల మొత్తమును తిరుమల తిరుపతి దేవస్థానములు అంశదాయమును సమకూర్చవలెను".

4. ప్రధాన చట్టము యొక్క 116వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (6)లో గల ఖండము (బి)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 116వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(బి) అప్పుడున్న మొత్తములపై ప్రతి ఐదు సంవత్సరములకు పదిశాతము పెంపుతో అన్నింటికీ ఎండోమెంట్ల పరిపాలక నిధికి ఐదుకోట్ల రూపాయల చెల్లింపునకు, సర్వశ్రేయో నిధికి నలుబది కోట్ల రూపాయల చెల్లింపునకు మరియు అర్చకులు మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధికి ఐదు కోట్ల రూపాయల చెల్లింపునకు కూడా వార్షిక బడ్జెట్‌లో నిబంధించబడవలెను."

5. ప్రధాన చట్టము యొక్క 161వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ప్రస్తుతమున్న వినాయింపుకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 161వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే, అప్పుడున్న మొత్తముపై ప్రతి ఐదు సంవత్సరములకు పదిశాతము పెంపుతో తిరుమల తిరుపతి దేవస్థానములు వార్షికంగా ఐదు కోట్ల రూపాయల అంశదాయమును నిధికి సమకూర్చవలెను.".

రద్దు మరియు వ్యావృత్తులు. 2021లో 14వ అధ్యాదేశము.

6. (1) ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధము లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రభుత్వము మరియు వారి ఉద్యోగులు అందించు సేవల విషయములో తిరుమల తిరుపతి దేవస్థానములు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 65వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ప్రకారము, సదరు దేవస్థానము పొందు ఆదాయము నుండి ఎండోమెంట్ల పరిపాలక నిధికి అట్టి వార్షిక ఆదాయములో ఏడు శాతమును లేక 50 లక్షల రూపాయల ఏక మొత్తాన్ని ఏది ఎక్కువైతే దానిని అంశదాయముగా ప్రభుత్వమునకు వార్షికముగా చెల్లించుటకు దాయిత్వము ఉన్నందుననూ;

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 70వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) ప్రకారము, కమీషనరు విహిత రీతిలో ప్రతియొక సంస్థ లేక ఎండోమెంటు యొక్క బడ్జెటు అంచనాలో చేసిన నిబంధనలపై ఆధారపడి, సర్వశ్రేయో నిధి నిమిత్తము చెల్లించదగు అంశదాయమును చెల్లించవలసినదిగా కోరుతూ నోటీసును జారీ చేయవలసి ఉన్నది ;

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 116వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (6)లోని ఖండము (బి) ప్రకారము, తిరుమల తిరుపతి దేవస్థానముల బడ్జెట్, 65వ పరిచ్ఛేదము క్రింద నిర్దేశించినట్టి వార్షిక ఆదాయములో ఐదు శాతము మొత్తాన్ని లేక ఒక కోటి ఇరవైఐదు లక్షల రూపాయలను, ఏది ఎక్కువైతే దానిని, 70వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేసిన సర్వశ్రేయో నిధికి చెల్లించుటకు కూడా నిబంధనను చేసినందుననూ;

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 161వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)కి గల వినాయింపు ప్రకారము, తిరుమల తిరుపతి దేవస్థానములు, ప్రభుత్వము ఆయా సమయములలో నిర్దిష్టపరచినట్లుగా అర్చక మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధికి అట్టి మొత్తాన్ని అంశదాయము చేయవలసి ఉన్నందుననూ, ప్రభుత్వము 2008-2009 నుండి అర్చక మరియు ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి నిమిత్తము సంవత్సరమునకు ఏబది లక్షల రూపాయలను చెల్లించవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానములను నిర్దిష్టపరచినందుననూ;

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లోని 30వ చట్టము)లోని 111వ పరిచ్ఛేదము ప్రకారము, తిరుమల తిరుపతి దేవస్థానములు, తమ సొంత నిధులను కలిగియుండి, హుండీలలో వేసిన అర్పణలతో సహా దానములు, బహుమతులు, కానుకల రూపంలో అది స్వీకరించిన అన్ని మొత్తములు మరియు ఏదేని ఇతర ఆదాయ వనరు నుండి ఏదేని రాబడి దాని ప్రత్యేక ప్రయోజన నిధిలో చేరి ఉన్నందున మరియు తిరుమల తిరుపతి దేవస్థానములు అన్ని చెల్లింపులను సదరు నిధుల నుండి చేయవలసి ఉన్నందుననూ;

తిరుమల తిరుపతి దేవస్థానములు, ఆదాయ పన్ను మరియు వివిధ ఇతర చట్టముల క్రింద ప్రయోజనములను పొందు నిమిత్తం హుండీ, అర్జిత సేవ టిక్కెట్ల వంటి తన అన్ని నిధులను ప్రత్యేక ప్రయోజన నిధిలో ఉంచుచున్నందుననూ; చట్టములోని నిబంధనలలో పేర్కొనినట్టి ఆయా శాతముల ప్రకారము కనీస శాసనవిహిత మొత్తములను చెల్లించు స్థితిలో అది లేదు. మరియు తిరుమల తిరుపతి దేవస్థానములు, ఇఏఎఫ్, సిజిఎఫ్ మరియు ఏడబ్ల్యుఎఫ్ అను మూడు పద్దుల క్రింద సంవత్సరమునకు రూ.2.25 కోట్ల ఏక మొత్తాన్ని చెల్లించుచున్నాయి. కాగా, రాష్ట్రంలోని జాయింట్ కమీషనరు కేడరు దేవాలయములు టిటిడి కంటే అధిక మొత్తాలను పై అంశదాయములకు చెల్లించుచున్నాయి. ఉదాహరణకు, శ్రీశైలం దేవస్థానము వార్షికముగా ముప్పది కోట్ల రూపాయల మొత్తమును చెల్లించును. అందుచేత, తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి శాసనవిహిత చెల్లింపుల లక్ష్యాలను నెరవేర్చడానికి గాను 1987లోని 30వ చట్టపు 65, 70, 116 మరియు 161 పరిచ్ఛేదములకు సవరణలను చేయవలసిన అవసరం ఉన్నది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 2021, ఆగస్టు 27వ తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 14వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2021, సెప్టెంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుచేయుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడినది.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.